
గ్లోబల్ హాస్పిటల్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

# వేడి కాదు

- పెనుమాక నాగేశ్వరరావు



**"అబ్బా... వూర్కోండి బాబూ! ఏవండీ... ప్లీజ్... ఇక చాలండీ. అమ్మో.... చంపేస్తున్నారు. వూర్కోరా." కిలకిల నవ్వులమధ్య మాట్లాడుతున్న మానసని కితకితలతో నవ్విస్తున్నాడు ప్రవీణ్.**

అలా నవ్వుతూ, పక్కమీద అటూ ఇటూ దొర్లుతూ చెదరిన పయ్యెదతో కనువిందుచేస్తూ కవ్విస్తున్న అందాలు వూరిస్తుంటే వూరుకోగలడా? ఆమె నడుం మడతల్లో అతని కుడిచేతి వేళ్లు నాట్యం చేస్తుంటే ఒయ్యారంగా వగలుబోతూ మెలికలు తిరిగిపోతున్నది మానస.

"అబ్బా... ఇంక చాలండీ. ఆయాసంగా ఉంది" రొప్పుతూ చెప్తున్న మానస బుగ్గమీద కసిగా ముద్దుపెట్టి మంచం దిగాడు ప్రవీణ్.

"మీకంటే కొత్త పెళ్లికొడుకు నయం. ఓ హద్దూ, అదుపూ ఉంటుంది" చిరుకోపం ప్రదర్శించింది మానస.

"కొత్త పెళ్లికొడుక్కేం తెలుస్తుంది? పావం, దారీతెన్నూ తెలీక ఏదో గెలిచేయాలని తాపత్రయ పడిపోతుంటాడు. గెలుపంటే ఏమిటో అలుపంటే ఏమిటో ఏం తెలుస్తుంది?"

"మూడున్నర నెలల క్రితం తమరూ కొత్త పెళ్లికొడుకులే!"

"నా సంగతి వదిలెయ్! మన విషయానికి వస్తే చాలా ఉంది చెప్పాలంటే..."


"అంటే కొత్తేం కాదనా?" చురుగ్గా అతన్ని చూస్తూ అన్నది మానస.

"అబ్బేబ్బే... అదేం కాదు..." కంగారు పడ్డాడు ప్రవీణ్.
"నువ్వలా చూడకు. ఏదో గ్యాస్..."
"ఏం కాదు, మీ మాటలు ఆ మాత్రం అర్థం చేసుకోలేనేంటి?"
"అయ్యెయ్యో... అట్లాంటిదేం లేదు, మానసా! నిన్ను ముట్టుకునేవరకూ మరో ఆడదానిచేయి పట్టుకునుంటే ఒట్టు" అంటూ తన చేతిని ఆమె తలపైన పెట్టాడు.
"అయితే ఇకనుంచి బడాయి కబుర్లు మానుకుంటారా?"
"ఆఁ..."



"అల్లరి మానుకుంటారా?"
"ఊహూ."
"మానుకోరా!"
"కోలేను."
"ఏం పాపం?"
"అదుగో అలా కనిపిస్తుంటే నాకు అల్లరి చేయాలనిపిస్తుంటుంది మరి" అంటూ పైట చాటుకు చూశాడు కొంటెగా ప్రవీణ్.
"అదే... అదే నేను మానుకోమంటున్నది" అంటూ పైటకొంగు నిండుగా కప్పుకుని, నడుం చుట్టూ తిప్పుకుని బొడ్లో దోపుకుంది మానస.
"ఈ గెటప్పు సూటు కావాలంటే.. సుమారు మరో పది వసంతాలు గడిచిపోవాలి అమ్మడూ"
"అప్పటికన్నా మీ పోకిరి చేష్టలు పోతయో, లేదో?"
"తథాస్తు" అన్నాడు చేతిని దీవిస్తున్నట్టుగా పెట్టి.
"దేనికీ?"
"పోకిరితనం పోకూడదని."
"అబ్బా... ఆశ" అంటూ అతడ్ని స్నానాల గదిలోకి సాగనంపింది బలవంతంగా.
'పెళ్లిచూపుల్లో ఈయన్ని చూసి పెద్ద మొద్దబ్బాయ్‌లాగున్నాడే, అనుకున్నాను. ఇప్పుడైనా వేరేవాళ్లెవరైనా ఆయన్ని చూసి అలాగే అనుకుంటారు. కానీ బాబోయ్... ఈ అల్లరి అల్లరి కాదు. పొద్దస్తమానం కొంగుచాటుకి చూపులు సారించే పనే...' అనుకుంటూ, లోలోపల సంతోషపడి పోతూ కూర్చున్న మానసకు పెళ్లిచూపులనాడు ప్రవీణ్ తనని పక్కకు పిలిచి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.
"నాకు జీతం తక్కువ. మా పెద్దవాళ్లు సంపాదించి పెట్టిన ఆస్తిపాస్తులేం లేవు. ఉద్యోగం ఒక్కటే ఉన్న ఆస్తి. పెద్దపెద్ద కోరికలు తీర్చటం నావల్ల కాదు. పైగా పాదుపంటే ఇష్టం. అలాగని పాపకు డబ్బాలు, తిలకంసీసాలు కూడా అవసరం లేదని మాత్రం అనను. నేనిప్పుడు వుంటున్నది ఒక్కటే గది కాస్తంత పెద్దదే. ఇంకొన్నాళ్లు మనం ఆ ఒక్క గదిలోనే ఉండాలి. ప్రస్తుతానికి చాపమీదనే పడక. ఇంకొంతకాలం వరకూ అంతే... సాదాసీదాగా, సరాదాగానే ఉండొచ్చు. అన్నీ ఆలోచించుకోవాల్సింది నువ్వే."

బ్యాంక్ ఆఫ్ ఇండియా (గుంటూరు)లో ఉద్యోగం. ఇప్పటివరకు 150కి పైగా కథలు ప్రచురితమయ్యాయి. వాటిలో దాదాపు 50 కథలు ఆంధ్రప్రభలోనే చోటు చేసుకున్నాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. నా తొలి నవల 'దేవుడి పాట' ఆంధ్రప్రభ వారపత్రికలో సీరియల్‌గా ప్రచురితమైంది. న్యూజెర్సీ కథల పోటీల్లో రెండుసార్లు మరో రెండు వారపత్రికల్లో బహుమతులు వచ్చాయి. 'సుమిత్ర గారిల్లు', 'నాన్నలూ జాగ్రత్త' అనే రెండు కథా సంపుటాలు వెలువడ్డాయి. నా కథకు బహుమతి నిచ్చిన ఆంధ్రప్రభ సంపాదక వర్గానికి, న్యాయనిర్ణేతలకు కృతజ్ఞతలు. నా రచనా వ్యాపకానికి ప్రోత్సాహమందిస్తున్న మిత్రులకు, సహోద్యోగులకు, పత్రికా సంపాదకులకు, పాఠకులకు కృతజ్ఞతలు.



అప్పుడు తన మనసులో అనుకున్న మాటలుకూడా గుర్తొచ్చినై- మానసకు 'ఏమిటో మనిషి జీతం, పొదుపు, చాపలు అని చెప్తాడు కానీ... నువ్వు నాకు నచ్చావ్.. నువ్వుంటే చాలు, నీ నవ్వు చాలా బాగుంది, నువ్వేకావాలి. లాంటి మాటలేం మాట్లాడడే. తెలీవా? రావా? పెళ్లయ్యాక ఎటూ సంపాదనలు, సరిపోక పోవటాలు గురించి మాట్లాడుకోక తప్పదు కదా.. కొంపదీసి పీనాసి ముఖంవాడు కాదు కదా! పొద్దస్తమానం డబ్బు డబ్బు అంటూ జపంచేసే రకం అయితే కష్టం, బాబు.'

బాత్రూం తలుపు తీసిన చప్పుడుతో ఆలోచనలనుండి తేరుకున్నది మానస.

"మేడమ్, నౌ అయామ్ రెడీ ఫర్ ఫుడ్ అండ్ ఆల్సో బెడ్" దగ్గరగా వచ్చి చెప్పాడు ప్రవీణ్.

"సర్లే మళ్లీ గోలచేయకండీ. పదండి, ముందు భోజనం చేద్దాం, పదవుతున్నది."

"అవునవును. నాకూ నీలాగే తొందరగానే ఉంది."

"నేనేం తొందర పడట్లా. పదవుతున్నదని టైం చెప్పేనంతే."

"ఆడాళ్లంతకంటే ఏం చెప్తారు. ఎలా చెప్తారు? ఆ మాత్రం అర్థం చేసుకోలేనా నీ మనసు, నా మానసా!" నాటకీయంగా అన్నాడు.

"నాటకాల్లోకి బాగా పనికొస్తారు. ట్రై చేయరాదు?"

"నాటకాలెక్కడున్నయ్? ఏకంగా సినిమా ఛాన్స్‌కోసం ట్రై చెయ్యడమే లేదంటే టీ.వీ. సీరియల్స్‌కి. అక్కడైతే.." కింది పళ్లు పైకి పైపళ్లని ఆనించి మానస వంక చూశాడతను.

ఏం మాట్లాడకుండా కోపంగా చూసింది భర్తకేసి.

"డబ్బులు బాగా సంపాదించొచ్చు, మానసా! అదీ నేననేది. నువ్వింకేందో అనుకుని నావంక గుర్రుగా చూత్తన్నావ్. కదండీ, అమ్మాయ్‌గోరూ.." భాష కూడా మార్చి నటిస్తూ మాట్లాడిన ప్రవీణ్ హావభావాలు చూసి పెద్దగా నవ్వకుండా ఉండలేకపోయింది మానస. అలా ముచ్చట్లు చెప్పుకుంటూ ముగించారు భోజనాల పర్వం.

***

షర్టు వేసుకుని కిళ్లీకొట్టు దగ్గరకు వెళ్లాడు ప్రవీణ్. పెళ్లికాకముందు రూంలోనే సిగిరెట్ కాల్చేవాడు. మానస వచ్చాక ఆ అలవాటు మాన్పించింది. ఇప్పుడు రూంలో మాత్రం సిగిరెట్ కాల్చటానికి వీల్లేదు. అందుకే వర్షం పడుతున్నా గొడుగులో బయటకే వెళ్లిరావడం అలవాటు చేసుకున్నాడు ప్రవీణ్. అంతేకాదు, రాత్రిపూట భోజనం అయ్యాక అలా బయటకు వెళ్లి సిగిరెట్ తాగివచ్చాక తప్పకుండా పేస్ట్, బ్రష్ ఉపయోగించాల్సిందే. ఆ పని పూర్తి చేసుకుని లోపలికి రాగానే ఒక యాలక్కాయని సిద్ధంగా వుంచుతుంది. గూట్లో ఉండే అద్దంముందు. అది అందుకుని నోట్లో వేసుకుని అప్పుడు చాపమీద నడుం వాల్చాలి. అదీ మానస వచ్చాక మార్చుకున్న... నేర్చుకున్న కొత్త అలవాట్లు. ప్రవీణ్ వచ్చేసరికి కంచాలు, గిన్నెలు సర్ది చాపేస్తుంది. దిండ్లు, దుప్పట్లు, మెత్తటి పక్క, పక్కనే ఓ వారపత్రిక. కొంచెం దూరంగా టేబుల్ లైట్ అమర్చి ఉంచుతుంది మానస.

మానస వంటింటి గిన్నెలు, కంచాలు సర్దుకుని పక్కదగ్గరకు వచ్చేసరికి వార పత్రిక తిరగేస్తూ పడుకుంటాడు ప్రవీణ్. చేతికి అందేంత దూరంలో టేబుల్ లైట్ ఉంటుంది. చాప, చాపమీదకు భార్య తయారుచేసిన మెత్తటి పరుపులాంటి బొంత, దిండ్లు తనే ఏర్పాటు చేస్తాడు ప్రవీణ్.

భర్త పక్కనే కూర్చుంటూ.

"ఏవండీ.. మీకో విషయం చెప్తాను. కోప్పడకూడదు" గారాబంగా అడిగింది మానస.

"కోప్పడే విషయమా" కాస్త కోపంగానే అడిగాడు ప్రవీణ్.

"మీరు సవ్యంగా ఆలోచిస్తే కోప్పడేదేం లేదు" అలిగినట్లు అన్నది.

"సరే, చెప్పు."

"మనకో డబల్‌కాట్ వుంటే బాగుంటుందండీ"

కోపంగా చూశాడు ప్రవీణ్.

"దానికోసం మనం పెద్ద ఇంట్లోకి మారక్కర్లేదు. ఈ గదిలోనే ఉండొచ్చు. సరిపోతుంది. నేను సర్దుతాగా ఇల్లంతా."

......

"అదీ మనం మన డబ్బుల్తో కొనుక్కో నక్కర్లేదు. పోయినసారి పండుగకు వెళ్లినప్పుడు మానాన్న ఏమన్నాడో తెల్సా?".

......

"మీ ఆయన ఒప్పుకుంటే ఆ డబుల్ కాట్ నే కొనిస్తా" అన్నాడండీ. మీరు 'ఊ' అంటే చాలు. వారం రోజుల్లో మనకి డబుల్‌కాట్ వుంటుంది" ఉత్సాహంగా చెప్పింది మానస.

భర్త మౌనం ఆమెకి మరింత ఉత్సాహాన్నిచ్చింది.

"చాపమీద పడుకోవడానికి నాకు కష్టంగా ఉండి కాదండీ.. మిమ్మల్ని ఇంకా బాగా సుఖపెడదామని..."

"మాటలు బాగా నేర్చేవు. అయినా ఇల్లు మారక్కర్లేదంటున్నావు గాబట్టి ఒప్పుకుంటున్నాను. తీరా అది వచ్చాక ప్లేటు మారిస్తే మర్నాడే ఆ మంచం ఆక్షన్ హాలుకు పంపిస్తాను. ఆనక నీయిష్టం, ఆలోచించుకో."

"ఓ.యస్. నేను ప్లేటూ మార్చను, గ్లాసూ మార్చను. మీరు మాత్రం మళ్లీ మాట మార్చకండి. నే జూసుకుంటాను" అంటూ అతని పక్కనే పడుకొన్నది. పుస్తకం మూసేసి, లైటు తీసేసి అర్ధాంగి అర్ధనగ్నాన్ని తనివితీరా తడుముతూ శృంగార శృతుల్ని మీటసాగాడు ప్రవీణ్.

భర్త చేతి స్పర్శకు వివశురాలవుతూ అల్లుకుపోయింది అతన్ని మానస.

ఆ పరవశంలోనే, ఆ తన్మయత్వంలోనే తనదైన శైలిలో భర్తకు తన మనసులో కోరికను చెప్పి ఒప్పించి 'సరే' అనిపించగలిగింది

మానస.

"మీరు సరే అనండి... మా నాన్న..."

ఆమె మాటలు పూర్తి కాకముందే...

"సర్సరే.. నీకంతగా డబుల్‌కాట్ కావాలని ఉంటే.. అలాగే... నీ ఇష్టప్రకారం కానీయ్..."

అతనా మాట అనగానే మురిపెంగా ముద్దాడింది నుదిటిపైన. అలా ముద్దాడుతున్న సమయంలో పెదవులకు తగులుతున్న ఆమె వక్షద్వయం అతన్ని వివశుడ్ని చేసింది. అంతే పెదవుల మధ్యన బిగించాడు. మళ్లీ మన్మథ సామ్రాజ్యానికి శ్రీకారం చుట్టాడు ప్రవీణ్. ఆనందంతో అల్లుకుపోయింది మానస. అలసిపోయే దాకా ఆడుకుని ఆ తర్వాత ఆదమరచి నిద్రపోయారు ఆలుమగలు.

***

ఇంట్లోకి వస్తున్న తండ్రికి సంతోషంగా ఎదురు వెళ్లింది మానస. "ఏ... నాన్నా... అంతా బాగున్నారా?"

"అందరం బాగున్నామమ్మా! నీ ఉత్తరం చూసిందగ్గర్నుంచీ మీ అమ్మ నన్ను నిలవనీయలేదంటే నమ్ము. సర్లెమ్మని అప్పటికప్పుడు బజారు వెళ్లి, తెలిసిన కొట్లో డబల్‌కాట్ తీసుకుని, అట్నుంచి అటే లారీ ఆఫీసుకు వెళ్లి వాళ్లకి అప్పగించి ఇంటికి వెళ్లాను. రాత్రికి ప్రయాణం అయ్యాను. ఓ గంటో, రెండు గంటల్లోనో లారీ నేరుగా మీ ఇంటి ముందుకు వస్తుందమ్మా" చెప్పాడు మానస తండ్రి.

తన చిరకాల వాంఛ నెరవేరబోతున్నందుకు బోలెడంత సంబరపడిపోయింది మానస. భర్త ఇంటికి రాకమునుపే లారీ వస్తే బాగుండనుకున్నది. అతను వచ్చేసరికి మంచం, పరుపు, పక్క సర్దేసి తనూ నీట్‌గా తయారై అలరించాలనిపించిందామెకు.

"అమ్మ కూడా వస్తే బాగుండేది నాన్నా". కాఫీ కప్పు తండ్రికి అందిస్తూ అన్నది మానస.

"రావాలనే అనుకున్నదమ్మా... మళ్లీ ప్రయాణం చేసే ఓపిక లేదని వెనకాడింది" చెప్పాడాయన.

లారీ పెద్దగా శబ్దం చేస్తూ ఇంటిముందు ఆగేసరికి ఉత్సాహంగా బయటకు నడిచింది మానస. దింపుతున్న మంచాలు చూసి నీరుగారిపోయింది. నిరుత్సాహం ఆవరించింది.

"ఇదేంటి నాన్నా. రెండు సింగిల్ మంచాలు తీసుకున్నారేంటి?" అసహనంగా అడిగింది.

"ఒక్కటే డబుల్ కాట్ కంటే రెండు సింగిల్ కాట్స్ మనకి లాభం అని తీసుకున్నానమ్మా. పైగా ఇవి దానికంటె ధర కూడా తక్కువకు వచ్చినై."

"అయ్యో... ముందుగా నన్ను అడగనన్నా అడగలేదేం నాన్నా?"

"అదేంటమ్మా... మీ అమ్మ కూడా ఇవే బాగుంటయ్యన్నదిగా!"

"అమ్మకీ, మీకూ ఏం తెలుసు? ఇప్పుడు ఇవి ఎవరు కొనుక్కుంటారు. అయినా ఇవి మీలా వయసు పైబడ్డ వాళ్లు కొనుక్కోవాలి కానీ, మాలాంటి వాళ్లక్కాదు."

"బాగుంది... ఈ వయసులో మాకీ మంచాలొక్కటే తక్కువ. సరే కొన్నాళ్లు ఉంచుకోండి. నీకు అంతగా నచ్చకపోతే అన్నయ్య పెళ్లయ్యాక ఈరెండూ వాడికి ఇచ్చి, మీకు నీ ఇష్టప్రకారం ఒకటే డబల్‌కాట్ కొనిపెడతాను. నే కొనటం ఎందుకు. నీకే




డబ్బిస్తాను. నువ్వే మీ ఆయన్తో వెళ్లి కొనుక్కుందువుగాని" అనునయించాడు తండ్రి.

ఆయన మనసుకు కష్టం కలిగించడం ఇష్టంలేక తనను తానే సమాధాన పరుచుకున్నది మానస.

ముచ్చటగా వున్న రెండు మంచాల్ని ఒకదానికి ఒకటి ఆనించింది. పరుపులు పరచింది. ముందు తను ఊహించుకున్న దానికి భిన్నంగా ఉన్నా ఉత్సాహం తెచ్చిపెట్టుకుని పడకను అందంగా ముస్తాబు చేసింది. భర్త వచ్చేవేళకు తనూ ముస్తాబయ్యేందుకు ఉపక్రమించింది. దగ్గర్లో ఉన్న ఆలయానికి వెళ్లాడు తండ్రి. తలుపు వేసుకుని స్నానానికి బయల్దేరింది మానస.

***



## మనసే దారి చూపుతుంది

అనేది యాక్షన్ హీరో అక్షయ్ కుమార్ మాట. ఇటీవల తను నటించిన 'అందాజ్' చిత్రాన్ని ముంబయికి దూరంగా వుండే ఓ థియేటర్లో భార్య ట్వింకిల్, అత్త డింపుల్‌లతో కలిసి చూశాడు అక్కీ. సినిమా ముగిశాక దాదాపు అర మైలు దూరం దాకా అభిమానులు అతన్ని చుట్టుముట్టే వుండటం విశేషం. 'అందాజ్' దేశమంతటా హిట్టయింది. దాంతో అక్కీ కెరీర్‌గ్రాఫ్ కూడా కాస్త పైకి పాకింది. "కథా, నా పాత్రా రెండూ నాకు ముఖ్యం. అందుకే చిత్రాల ఎంపికలో నా మనసు చెప్పినట్లు వింటాను. నేను చేసే చిత్రాలూ, పాత్రలూ కూడా ఎప్పటికప్పుడు విభిన్నంగా వుంటాయి కనుకనే జనం వాటిని చూస్తారు" అనే అక్కీ, తనను చూసేందుకు వచ్చిన పిల్లలతో సరదాగా మాట్లాడి, ఆటోగ్రాఫులిచ్చి వారికి సాండ్ విచెస్, జ్యూసెస్ కూడా పంచి వాళ్ల ఆనందాన్ని పంచుకున్నాడు. పిల్లలంతా "అక్కీ, అవర్ గ్రేట్ స్టార్" అనుకుంటూ తిరిగి వెళ్లటం అక్కీకి కళ్ల విందు!

మామగారి ఆలోచనకు విరగబడి నవ్వాడు ప్రవీణ్. అతని పరిహాసానికి మొదట్లో తనూ తమాషాగా ఫీలయినా, తర్వాత కొంచం ఉడుక్కుంది మానస.

భోజనాలు చేస్తున్నంతసేపు సరదా మాటల్తో మామగార్ని, మానసని ఆటపట్టించిన ప్రవీణ్, మానసకి కోపం వస్తుందేమో ననే అనుమానం వచ్చి ఆగిపోయాడు.

భోజనాలు పూర్తికాగానే తిరుగు ప్రయాణం అయ్యాడు మానస తండ్రి. ఎంత బలవంతం చేసిన ఆపూట ఉండలేదాయన. ఆయన్ని ఆటో ఎక్కించి ఇల్లు చేరారు భార్యాభర్తలు. శ్రీమతి కోరిక మేరకు ఏర్పరచుకున్న డబుల్ కాట్ మీద మొదటిసారిగా పవళించాడు ప్రవీణ్. పక్కనే వచ్చి కూర్చుంది మానస. భర్త కళ్లల్లోకి గర్వంగానూ, ఆప్యాయంగానూ చూస్తూ ముసిముసిగా నవ్వింది.

కొంటెగా ఆమెవైపు చూస్తూ దగ్గరకు లాక్కున్నాడు ప్రవీణ్. "మొత్తానికి నీ కోరిక నెరవేరింది. పాపం, మీ నాన్న చాలా శ్రమపడ్డాడు."

అవునండీ.. రోజూ మీరు చాపమీద పడుకుంటే బావుండలేదు."

"నేను పడుకోవటం బాగుండలేదా? చాపమీద... బాగుండటంలేదా?"

"ఏయ్... ఆ మాటలే వద్దంది" అంటూ చూపుడు వేలుతో బుగ్గపై పొడిచింది మానస.

ఆమె చేయి పట్టుకుని బలంగా తనకేసి హత్తుకున్నాడు. వెచ్చని కౌగిలి అందిస్తున్న హాయిని ఆస్వాదిస్తూ ఆమె పెదవులపై గట్టిగా ముద్దాడాడు. సిల్కు ముసుగు తీసుకున్న పసిడి ఎత్తుల స్పర్శ అతడ్ని మరింత రెచ్చగొట్టింది. తమకంగా ఆమెను పక్కకు లాక్కుని, గట్టిగా కౌగిలించుకున్నాడు.

కొత్త పరుపు మెత్తదనం, భర్త కౌగిలిలోని వెచ్చదనం మానస మనసుని పరవశింప చేయసాగాయి. అధరామృత పానంలో, మధురూహల మైకంలో, బిగువైన ఎదపొంగుల బంధంతో, నులివెచ్చని శ్వాసల్తో ఒకరి కొకరు మరింత, మరింత దగ్గరవుతూ, తపన తీర్చుకుని, కునుకు తీశారు.

***

ఆ గదిలోనే మానస, ప్రవీణ్‌ల కాపురం కలతల్లేకుండా సాగిపోతూ ఉన్నది. చిలిపి తగవులు, అలకలు, బ్రతిమిలాటలు మాత్రం కాస్తంత ఎక్కువైపోయినై.

భర్తపై అలిగినప్పుడు మాత్రం "ఇవ్వాళ డబల్‌కాట్ తప్పదు" అని హెచ్చరిక చేయడం మొదలు పెట్టింది మానస.

మొదటిసారి అర్థం కాలేదు ప్రవీణ్‌కు. అలక పర్యవసానంగా ఆ రాత్రి మంచాల్ని దూర దూరంగా జరిపి, మూతి ముడుచుకుని పడుకుంది మానస. అప్పుడర్థం అయిందామె హెచ్చరికకు అర్థం. మొదటిసారిగా మామగారు చేసిన నిర్వాకానికి కోపం వచ్చింది ప్రవీణ్‌కు.

అది మొదలు అలక వహించినప్పుడల్లా డబల్ కాట్ అని ఆమె బెదిరించటం, అతను బ్రతిమిలాడుకుని మానసని ప్రసన్నం చేసుకోవడం పరిపాటయిపోయింది.

'తెలిసో తెలియకో నాన్న డబల్‌కాట్ అనగానే రెండు విడివిడి మంచాలు తీసుకురావడం ఒకందుకు మేలే జరిగిందిలే. అయ్యగార్ని ఆట పట్టించేందుకు మంచి వీలు దొరికింది' అనుకున్నది మానస.

మంచాలు దూరం చేయటానికి ఒక్కరు చాలు, మళ్లీ దగ్గరగా జరుపుకుని, కలుపుకునేందుకు ఒక్కరే చాలు. కానీ మనసులు దూరం అయితే మళ్లీ కలవాలంటే ఇద్దరూ కావాలి. ఇద్దరూ తమ తమ మనసులు మార్చుకుని సర్దుకుపోవాలి. సరిపుచ్చుకుపోవాలి. ఒకరి మనోభీష్టానికి దగ్గరిగా మరొకరి మనసు జరుపుకోవాలి. అప్పుడే అందం, ఆనందం. ఆ ఆలుమగల డబుల్ కాట్ ఎక్కువసార్లు దూరంగా జరక్కుండా వుండాలని, ఎప్పుడూ కలిసే ఉండాలని ఆశీర్వదిస్తూ ఉన్నట్టుగా దేవుడి పటం, పటం పైనున్న బెడ్‌లైట్ కాంతిలో స్పష్టంగా కనిపిస్తున్నది ఆ గదిలో.

■